# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 02 ఏప్రిల్, 2026 | పేజీలు :08


## శ్రమదోపిడీపై ఉద్యమించాలి




వివరాలు మెయిన్‌లో...

## నియోజకవర్గ అభివృద్ధే ఏకైక ఎజెండా



స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/జనగామ :** స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధియే తనకు ఏకైక అభివృద్ధి అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘనపూర్ మండలంలోని మీదికొండ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి 60లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డును ప్రారంభించారు. పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు. కెసిఆర్‌పై కవిత చేసిన ఆరోపనలకు వెంటనే సమాదానం చెప్పాలన్నారు. అసలు బిఆర్ఎస్ నుండి కవిత ఎందుకు బయటకు వెళ్లిందో చెప్పుకోలేని దుస్థితిలోకెసిఆర్ కుటుంబం ఉందన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించింది మీరే కదా అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం..ఇతరు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవెర్చేందుకు, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానన్నారు. నేడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయంటే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడంతోనేనన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయని, తాను తప్పుడు పనులు చేయను..తలవంపులు తీసుకురామన్నారు. 32 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క రూపాయి అవినీతి చేసినట్లు నిరూపించినారాజీనామ చేస్తానన్నారు. మీదికొండ గ్రామ ంతో 32 ఏళ్ల అనుబంధం ఉందని, ఏ ఎన్నిక వచ్చినా తనకు మెజా రిటీఇస్తారన్నారు. గ్రామానికి 35 ఇల్లు, ఎంపి నిధుల ద్వారా యాదవ, పద్మశాలి భవనానికి 20లక్షలు,60 లక్షలతో సిసి రోడ్డు, గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరు 15 కోట్లతో రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, మీదికొండ గ్రామానికి గోదావరి జలాలు తీసుకొస్తామన్నారు. పేదల సొంతింటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందనారను. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపత్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లావణ్య శిరీష రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మేడే వేడుకల్లో జెండా ఎగురవేత: ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలు పాల్గొంటూ కార్మిక జెండా ఎగురవేశారు.మొదటగా ఆర్టీసీ కార్మికులు ఆధ్వర్యంలో హనుమకొండ డిపో1 లో ఏర్పాటు చేసిన వేడుకలో పాల్గొన్నారు.తరువాత హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్టీయూసి ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలలో కాంగ్రెస్ రామహిళా పాల్గొన్నారు.అనంతరం వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలో హాజరై జెండా ఆవిష్కరించారు.తదనంతరం కాజీపేట 47 వ డివిజన్ పరిధిలో అల్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం వేగంగా స్పందించి మంత్రివర్గ సమావేశం ద్వారా పరిష్కార చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు.ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మరణాన్ని కొంత మంది రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయని విమర్శించిన ఎమ్మెల్యే, ఆ కుటుంబానికి నిజమైన అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి కార్మికుడికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన, కష్టకాలంలో ఒక సోదరుడిలా పక్కన ఉంటానన్నారు. కాజీపేట ప్రాంత కార్మికుల కోసం భవన నిర్మాణానికి ఇప్పటికే స్థలం కేటాయించినట్లు తెలిపారు. అదనంగా ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేసి భవన నిర్మాణానికి సహకరిస్తానని ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సీతక్క

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :మంగపేట:** మండలం కేశాపూర్ గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కూలీలతో కలిసి పలుగు, పార చేతబట్టి పనిలో పాల్గొని వారితో అనుబంధాన్ని పంచుకున్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి, తీవ్ర ఎండల నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కూలీలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.



**శ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణానికిహాజరైన సీతక్క**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో క్రీస్తు శకం ఆరవదశబ్దంలో హేమచల కొండల్లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన స్వామి వారి కల్యాణంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థానఇఒ వీరాస్వామితో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు నృసింహ స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ఐటిడిఎ పిఒ లెనిన్ వత్సల్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, ఎఎస్‌పి ఏటూరునాగారం మనన్ బట్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ టివిఆర్ సూరి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహసీల్దార్ తోట రవీందర్, మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడుపంజాల రమేష్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్‌గా మార్చు 8 గంటల పనిని 12 గంటలకు మార్చి కార్మికుల శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో శుక్రవారం 141 వ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా వాడ వాడల ఎర్రజెండాలు ఎగరవేశారు. అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన సిపిఐ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జార్ చక్రవర్తి నిరంకుశ కార్మిక వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా కార్మికులు ప్రదర్శన నిర్వహిస్తా ఉంటే విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో చనిపోయిన కార్మికుల రక్తం రోడ్డున పారుతా ఉంటే ఒక కార్మికుడు తన తెల్ల చుక్కను చింపి రక్తంలో ముంచి ఎగరేసిన ఎర్రజెండాఅని, ఆనాటి నుండి నేటి వరకు కార్మికులకు అండగా ఉండి అనేక పోరాటాలలో విజయాలు సాధించి కార్మిక చట్టాలను సాధించిన జెండా ఎర్రజెండా, కార్మికులు సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులను వెట్టి చాకిరీలోకి నెట్టి వేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పడుతుందని, ఈ కుట్రను కార్మికులు ఐక్యమత్యంతో పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, దిడ్డి పార్థసారథి, బానోతు వీరు నాయక్, ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు సారయ్య, ప్రశాంత్, ఆంజనేయులు, యాకయ్య, కార్మిక సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు




**ఏఐటియూసి ఆధ్వర్యంలో...**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే దినోత్సవం సందర్భంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ అన్నారు శుక్రవారం నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో సిపిఐ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడలు అమలుకై నోటిఫికేషన్ జారీ చేసిందని, వీటిని కొన్ని రాష్ట్రాలు అమలు చేయడం లేదని కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంత వరకు చేయమని చెప్పడం లేదని అన్నారు. తెలంగాణలో కూడా నాలుగు లేబర్ కోడు పెట్టాలని అమలు చేయొద్దని, అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్, ఇల్లందుల సాంబయ్య, కుమారస్వామి, జయ, రమేష్, కుమారస్వామి, కందికొండ సాంబయ్య,ఎస్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో ఘనంగా మే డే వేడుకలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండలంలోని నస్కల్, వెంకటాపూర్, నిజాంపేట్ గ్రామపంచాయతీలలో మే డే సందర్భంగా శుక్రవారం కార్మిక సంఘాలు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో పారిశుధ్య కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు, హమాలి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల కృషి వల్లే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడితేనే తమ హక్కులు సాధించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో దుర్గయ్య, లింగం, నరేష్, ఇంద్రవ్వ, పోచవ్వ, ఎల్లయ్య, రమేష్, రవెజ్, ఏసు కుమార్, నర్సింలు, భిక్షపతి, బాగులు, సురేందర్ భిక్షపతి పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి విద్యాధికారిగా రాజు నియామకం

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారిగా ఎస్ రాజు నియామకమయ్యారు. శుక్రవారం బాధ్యతలు స్వాకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్యా వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, విద్యాశాఖ పర్యవేక్షకులు లక్ష్మి కాంత్, సమగ్ర శిక్ష అధికారులు నవీన్ రాజులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**సిపిఎం మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రజెండాను ఎగురవేసి మేడే వేడుకలను ఘనగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంఘ ఎల్లయ్య,బొమ్మిడి సాయి కృష్ణ,బోనగిరి లింగం, సర్పంచ్ బొల్లం శ్రీధర్,మాజీ ఎంపీటీసీ లింగాల లక్ష్మణ్,నాయకులుగాజె లక్ష్మణ్, కుంట శ్రీనివాస్,దుగాయని రాములు, బోనగిరి పర్శరాములు,సంపత్,ఆయా గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఎస్ బోల్తాపడి పలువురికి గాయాలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామశివారులోని శ్రీగట్టుమల్లికార్జునస్వామి బైపాస్ రోడ్డులో శుక్రవారం టాటా ఏస్ బోల్త పడిన సంఘటన గూర్చి 108 కు సమాచారం అందించగా విషయం తెలుసుకున్న వేలేరు మండలానికి సంబందించిన 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని గాయ పడిన ఆరుగురు వ్యక్తులు చెన్నబోయిన శ్రీనివాస్,చెన్నబోయిన రజిత,నరబోయిన సమ్మక్క,బాలబోయిన రమ్య,గోండ జమున,గోండ సంజన,నారబోయిన ఎల్లమ్మలను 108 అంబులెన్స్‌లో చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజిఎం కు తరలించడం జరిగిందని 108 సిబ్బంది పైలెట్ దయాకర్,టెక్నీషియన్ లింగమూర్తి తెలిపారు.

# విబి–జిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఉపాధి హామీ కూలీ కార్మికులైన హక్కుదారుల గొంతును అడుగడుగున నొక్కి వేస్తూ,ఇరవై ఏండ్ల ఉపాధి చట్టాన్ని రద్దు చేసి నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబి గ్రామ్ జీ బిల్లు 2025ను ఏకపక్షంగా అమలు చేయడం సరైంది కాదని అన్నారు.ఈ చట్టం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకంగా రూపకల్పన చేసిన చట్టమేనని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుచుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం నాడు ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో చెరువు పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో మే డే నుండి జూన్ పదహారు జాతీయ గృహ కార్మికుల దినోత్సవం వరకు నిర్వహించే ఉపాధి హామీ హక్కుల పరిరక్షణ యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని,కనీస వేతనాలను చట్ట బద్ధంగా అమలు చేశారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి నేటి వరకు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ,కూలీల హక్కులను కాలరాస్తుందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూలీల పక్షాన నిలబడి విబి గ్రామ్ జీ బిల్లును రద్దు చేసే విధంగా గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నూతన ఉపాధి హామీ చట్టాన్ని పొందించాలన్నారు .ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఫోటో ఆప్ లోడ్ విధానమైన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్‌ను పూర్తిగా రద్దు చేయాలన్నారు.బిజెపి సర్కారు కూలీల గొంతు నొక్కేందుకే కొత్త కొత్త విధానాలను తీసుకువస్తుందని వాపోయారు.విబి గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేసేంత వరకు ఉపాధి కార్మికులు తమ హక్కులకై నినదించాలన్నారు.పాత విధానంతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకొనుటకు దేశ వ్యాప్తంగా నిర్వహించే ఉపాధి హామీ హక్కుల పరిరక్షణ యాత్రలో ఉపాధి కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరింత వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులను ఆదేశించారు.శుక్రవారం ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల, ఎలుకుర్తి గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద నిల్వలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన పరిమాణం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు ముందుగానే కూపన్ విధానం అమలు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరళంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తక్షణమే తరలించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వంటి మౌలిక సౌకర్యాలు సమృద్ధిగా ఉండాలని, ఎలుకుర్తిలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను అభినందించారు. రైతుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, వారికి చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే అధికారులను సంప్రదించాలని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి జిల్లాలో ఇప్పటివరకు 3.61 కోట్ల రూపాయల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్‌కు తెలిపారు. రైతులకు చెల్లింపులు వేగవంతంగా జరుగుతున్నాయని, గన్నీ సంచుల కొరత లేదా ధాన్యం తరలింపులో ఎటువంటి సమస్యలు లేవని వివరించారు.

### ఉపాధి హామీ పనుల పరిశీలన

మండలంలోని సాయిపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించారు. కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, వేసవికాలం దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య పనులు నిర్వహించాలని సూచించారు. వడదెబ్బ నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు తెలిపారు. పనులకు సంబంధించిన బిల్లులు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పన్నుల వసూళ్లకు కట్టుదిట్టమైన చర్యలు



**ప్రజాపక్షం/జనగామ :**పన్నుల వసూళ్లకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో పాటు పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సేవలో రాజీ లేకుండా పనిచేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీ అభివృద్ధి, పలు పనులు, మరమ్మత్తులు తదితర అంశాలపై మున్సిపల్ చైర్మన్ తాటికొండ విజయ్‌కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లో సమీక్షించారు. మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి విభాగానికి సంబంధించిన అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. పారిశుద్యం, జనన, మరణ, వివిధ అభివృద్ధి పనులు, బిల్డింగ్ అనుమతులు, ఆస్తి, వాణిజ్య పన్నులు, పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాల్టీలోని 18 వార్డుల్లో మౌళిక వసతులు, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. పట్టణంలో 21 ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, ఇది నిరంతరం జరిగేలా చూడాలన్నారు. పట్టణంలోని బిల్ కలెక్టర్లు 8, ట్రాక్టర్లు 8, స్వచ్ఛ ఆటోలు 2, డోజర్లు రెండు, ఉన్నందున ప్రతి రోజు ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు చెత్త సేకరణ పూర్తి చేయాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరించే కార్యక్రమం ముఖ్యమని వివరించారు. పన్నుల వసూళ్లపై సమీక్షిస్తూ మిగిలిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బిల్డింగ్ నిర్మాణ అనుమతుల్లో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ కింద ధరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. పట్టణ ప్రగతిలో వార్డులు శుభ్రంగా ఉంచాన్నారు. మున్సిపల్ చైర్మన్ తాటికొండ విజయకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారులు, వార్డుల్లో స్వీపింగ్ సరియైన సమయంలో నిర్వయించాలనారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ వసూలు చేపే అంశంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ పనులు త్వరగా పూర్తి చేయాల్సి ఉందని, టెండర్ దశలో ఉన్న పనులకు వెంటనే టెండర్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కమీషనర్ రాధాకృష్ణ, మేనేజర్ సత్యనారాయణ, పట్టణ ప్రణాళిక అధికారి సుష్మా ఇంజనీరింగ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్,బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## శిశువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**ప్రజాపక్షం /మెదక్:** ప్రజా పాలనప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమ్లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో దత్తత సహాయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ లో దత్తత సహాయక కేంద్రంను మున్సిపల్ చైర్ పర్సన్ దాధిక భూపతి రాజు, డీఆర్డి ఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీసీఈఓ ఎల్లయ్య జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డిఎం హెచ్ఓ శ్రీరాం, డిపిఒ యాదయ్య తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను వదిలేయకుండా ప్రభుత్వానికి అప్పగించి చట్టబద్ధంగా దత్తత ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి రోజులో హెల్ప్‌డెస్క్ ద్వారా దత్తత ప్రక్రియ పై పూర్తి సమాచారం అందిస్తామని తెలిపారు. జిల్లా లో ఇప్పటి వరకు 4 చట్టబద్ధ దత్తతలు జరిగాయని, 11 అక్రమ దత్తతలను అడ్డుకుని 5 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. దత్తతకు సంబంధించిన నమోదు ప్రక్రియను వాత్సల్య పోర్టల్ ద్వారా చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ చిన్న పిల్లలను దత్తత తీసుకునేవారు చట్టంలో ఉన్న నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. దత్తత సహాయ కేంద్రం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి

కార్మికుల సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి జరుగుతుందని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులందరికి ముందుగా కార్మికు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ కార్మికుడికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నివేదిక పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. కార్మికశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కార్మికశాఖ సహాయ కమీషనర్ సాహితి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## కార్మికుల త్యాగాల ఫలితమే మేడే దినం..

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మి సంఘం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా మెదక్ సర్కిల్ కార్యాలయం ముందు శుక్రవారం జిల్లా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ కార్మికుల జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మేడే అనేది సాధారణ పండగ కాదని, కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటానికి ప్రతీకగా నిలిచిందని తెలిపారు. అమెరికా చికాగోలో కార్మికులు రోజులకు 18 గంటల పనిభారాన్ని 8గంటలకు పరిమితం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టారని గుర్తుచేశారు. కార్మికుల ఐక్యతే వారి అసలు బలం అని, తమ హక్కుల సాధన కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, సాయిలు, తోఫిక్‌అలీ, వెంకటేశం, భిక్షపతి, అజీజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**గ్రామ ప్రజలు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లింగాపూర్ ఉపసర్పంచ్ రవి నాయక్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఉన్న బిచ్చిరేని కుంటలో ఉపాధి హామీ పనులను గ్రామ ఉప సర్పంచ్ రవి నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్త తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న గ్రామంలోని గ్రామ ప్రజలకు పనులు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కన్నర్ల ఆంజనేయులు బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పోరాట ఫలితమే పని గంటలు కుదింపు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** ఆనాటి కార్మికుల పోరాట ఫలితమే నేడు 8 గంటల పని దినాలు అమలులో ఉన్నాయని సిపిఐ రాష్ట్ర సమితి మాజీ సభ్యుడు దయానందారెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో శుక్రవారం కార్మిక దినోత్సవాన్ని ఉపాధిహామి కూలీలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేస్తేనే కూలీ డబ్బులు ఇస్తామని చెప్పడం అధికారులు తెలుపడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్షపతి,సఫాయి కార్మికులు చంద్రయ్య,మధు, లక్ష్మి, భవన నిర్మాణ కార్మికులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిని ఆక్రమిస్తే చర్యలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గ్రామ కంఠం భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జగదేవ్‌పూర్ తహాశీల్దార్ నిర్మల హెచ్చరించారు మండల పరిధిలోని తిగుల్ ఆక్రమనకు గురైన గ్రామ కంఠం భూమిని శుక్రవారం తహాశీల్దార్ నిర్మల, ఎంపిఒ ఖాజామోసినొద్దిన్, ఎస్సై కృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామ కంఠానికి సంబంధించిన భూమిని ఎవరైన కబ్జా చేసిన చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. నూమికి సంబంధించినఏ పత్రాలు లేకుండా నిర్మాణాలు చేపడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆనంతరం కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలానికి చూట్టు కంచే ఏర్పాటు చేశారు.

పోటో, రైటఫ్: 1 జెపిఆర్ 2పి: గ్రామస్థులతో మాట్లాడుతున్న తహాశీల్దార్ నిర్మల

## కొమురవెల్లిలో ఘనంగా మేడే వేడుకలు..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:**మండల కేంద్రంలోని కొమురవెల్లి స్తూపం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మేడే వేడుకలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతతో కలిసి ఎర్ర జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**ప్రపంచ 141వ కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ, హమాలి, భవన నిర్మాణ, ఆటో కార్మిక ఇతరుల కార్మిక దినోత్సవం సందర్భంగా, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానందం ఆధ్వర్యంలో, మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో మేడే జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం సిపిఐ పార్టీ, మేడేను ప్రకటించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన వీరస్వామి, బర్లఅంజయ్య ఎం.కుమార్, నక్కల ఎల్లయ్య, పి.వెంకన్న, సిహెచ్ ఎల్లయ్య, ఎన్. లక్ష్మణ్, పి,పక్కిరయ్య, కే.శ్రీనివాస్, జె.రాములు, కే.రవి, నాగయ్య,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ జాతరలో పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :**మే నెల నుండి జూన్ నెల వరకు సాగే రేణుక ఎల్లమ్మ జాతర వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్ హజరై ఆమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలోని దేవత విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ జాతర కు తెలంగాణ జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు లక్షాది భక్తులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య, వైస్ చైర్మెన్ చిత్తారి పద్మ రవిందర్, ఆర్‌డిఒ రాంమూర్తి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, ఆలయ ఈ వో కిషన్‌రావు, మార్కెట్ కమీటి చైర్మెన్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ బొల్లిశెట్టి శివయ్య, వైస్‌చైర్మెన్ బంక చందు,తోపాటు మున్సిపల్‌కౌన్సిలర్లుస్థానికప్రజాప్రతినిధులు పాల్గొన్నా రు.




**హుస్నాబాద్ డిపోలో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

తెలంగాణ బిసిరవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ఆర్‌టిసిడిపోలో కార్మికులతో కలిసి మేడే ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్బగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఈ రొజు మేడే ఉత్సవాలను హుస్నాబాద్‌లో జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపటిన్ల 48 గంటల్లో మహాలక్ష్మి పథకంఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని అన్నారు. లాస్ ఉన్న ఆర్‌టిసి నేడు మహాలక్ష్మి పథకంతో లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి , వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ఆర్‌టిసిఇడి సోలమాన్, డి ఎం , స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తాలు తీసిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలోల తాలు తీసిన ధాన్యాన్ని మాత్రమే అధికారులు కొనుగోలు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి,తడకపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఆధునా తన పాడి క్లీనర్ పనిచేయటం లేదని , తాలు తీయటం లేటవుతుందని రైతులు కలెక్టర్‌కు తెలుపగా వెంటనే మార్కెటింగ్ డిఎం నాగరాజుకు ఫోన్ చేసి రిఫేర్ చేయించాలని ఆదేశించారు. పాడిక్లీనర్, కాంటాల తేమశాతం యంత్రాలు చెక్ చేసుకొని ఏలాంటి సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కరించాలని సెంటర్ సిబ్బందిపై మండిపడ్డారు. తాలు తీసిన ధాన్యాన్ని వెంటనే గన్నీ బ్యా గుల్లో నింపి లోడ్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు, టెంట్, కుండలో తాగునీరు, తాలుతీసే యంత్రాలు. వెయింగ్ మిషన్స్ టార్పాలిక్ కవర్లు. సుతిల్ దారాలు, గన్ని బ్యాగులు ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై ఆలోచన చేయాలన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు కోసం ప్రభుత్వం అనేక విధాలుగా సబ్సిడి ఆధునాతర కర్మగారం జిల్లాలో ఉందని, అయిల్‌పామ్ సాగుచేస్తే కోతులు, చీడ.పీడల బాధ ఉండ దని రైతుల సూచించారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను మే డే సందర్భంగా బేషరతుగా ఎత్తి వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మే డే సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోసిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ర్యాలీ నిర్వహించి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ప్రత్యక్షంగా పోరాటాలకు కార్మికులంతా సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి మల్లేష్, నాయకులు దానియల్, ఎల్లయ్య, అబ్బయ్య, సోమయ్య, నాగేష్, రమేష్, సుధాకర్, మురళి, మల్లేశం, రేణుబాబు, బుచ్చయ్య, అంజయ్య, శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోళ్లు చేయకుంటే పోరాటం: ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మక్క జొన్నలు విక్రయించేందుకు తీసుకువస్తే నెల రోజులు కావస్తున్నా కొనుగోళ్లు చేసేవారు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని త్వరలో కొనుగోలు చేయకుంటే ఉద్యమాలు చేపడుతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌లోని మక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ నెల 5 వరకు మక్కలు కొనుగోలు చేయకుంటే రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరావు, అశోక్‌రెడ్డి, వేణు, ఎల్లయ్య, సర్పంచ్‌లు విజయ, మహేందర్ నాయక్, సురేష్ నాయక్, దస్తగిరి, కర్ణాకర్ రెడ్డి, రవి వర్మ, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యత అవసరం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యత అవసరమని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామాలలో సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మేడే స్పూర్తితో పెట్టుబడిదారుల కార్పోరేట్ మతోన్మాధులకు వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ ఐక్యత సాధించి వర్గ పోరాటాలను ఉదృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు,యాకూపాషా, సుధాకర్, అజయ్, పెద రాములు, చంద్రమౌళి, మల్లయ్య, ఎల్లయ్య, విష్ణు పద్మ, నూర్సిస, సంపూర్ణ, ఆటో యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, సంపత్, సతీష్, రజని, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శక్తికి శ్రమకు తగిన గౌరవం అందించాలి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కార్మికులకు శ్రమకు తగ్గట్టుగా గౌరవం అందించడమే కార్మికులకు మనం ఇచ్చే గౌరవం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్మిక సంఘాల ఆద్వర్యంలో జరిగిన మే డే ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భీమాతోనే కుటుంబాలకు ధీమా ఉంటుందన్నారు. పవర్ లూమ్, హమాలీ, సిఐటియు,ఎఐటియుసి, ఇతర ఉద్యోగ సంఘాల ఆద్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్న, నాయకులు రవీందర్, వెంకట నారాయణ, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం: ఝాన్సిరెడ్డి




**ప్రజాపక్షం/దేవరుప్పుల:** చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి తెలిపారు. మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో మేడ విద్యాసాగర్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఝాన్సిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సర్పంచ్ కొండ ఊర్మిల మల్లారెడ్డి, విజయ డైరీ చైర్మన్ ధర్మారెడ్డి, నాయకులు సురేష్ బాబు, వెంకన్న, అనిల్‌రెడ్డి, రమేష్, గణేష్, రామచంద్రనాయక్, జాకీర్, నర్సయ్య, సోమయ్య, పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు అన్నదానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవ సందర్భంగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ మండల కేంద్రంలోని గుడి చెరువు ఆవరణలో ఉపాధి హామీ కూలీలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన కూలీలకు మాంసాహార భోజనం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో...

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి సారయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య మాట్లాడారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కళింగరాజు, సారయ్య, సోమన్న, బిక్షం, సోమయ్య, వెంకన్న, సంధ్యారాణి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు టి షర్ట్‌ల పంపిణీ

ప్రజాపక్షం/రాయపర్తి:అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని భవన నిర్మాణ సంఘం కార్మికులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన టి షర్ట్‌లను శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు లేతకుల రంగారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు ఐత కుమార్, బల్లెం యాదగిరి, మంద సోమయ్య, రవి, సుబ్బారావు, భాస్కర్, రాజు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం

ప్రజాపక్షం/నెక్కొండ:మండలంలోని పనికర గ్రామం వైశాఖ పౌర్ణమి సందర్భంగా భక్తి పరవశంలో మునిగిపోయింది. గ్రామంలో వెలసిన ప్రాచీన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచింది. ఉదయం నుండే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద మంత్రోచ్చరణల మధ్య అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం లక్ష్మీ దేవితో స్వామివారి దివ్య కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ దృశ్యాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ఎడ్ల బండ్లతో గుట్ట చుట్టూ నిర్వహించిన ప్రదక్షిణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంప్రదాయ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం భక్తుల మనసులను హత్తుకుంది. రాత్రివేళ స్వామివారిని గ్రామ వీధుల్లో ఊరేగించగా, హారతులు, భక్తి గీతాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్వామివారి దర్శనం పొందిన ప్రతి ఒక్కరికి శాంతి, సౌభాగ్య కలగాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో వెల్లివిరిసా యి. భక్తి, భక్తుల ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ మహోత్సవం విజయవంతంగా ము గిసింది.

## వడదెబ్బతో ఒకరి మృతి

ప్రజాపక్షం/భూపాలపల్లి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు గ్రామంలో వడదెబ్బతో ఓ కూలీ మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మునిగాల చందర్ (40) రోజువారీ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మొక్కజొన్న పనులకు వెళ్లిన చందర్, తీవ్ర ఎండలో సాయంత్రం వరకు శ్రమించాడు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురై ఇంటికి చేరుకున్న అనంతరం స్నానం చేసి విశ్రాంతి తీసుకుంటూ నిద్రలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు స్పందన, అర్చన ఉన్నారు. కుటుంబానికి ప్రధాన చందర్ అకస్మాత్తుగా మృతి చెందడంతో భార్య, పిల్లలు తీ వ్ర దుఃఖంలో మునిగిపోయారు. తన భర్త మృతి నేపథ్యంలో కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సుమలత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి, వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రా మస్తులు పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

# కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుదాం

బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



ప్రజాపక్షం/ వరంగల్ : అమెరికాలోని చికాగోలో కార్మికులు చిందించిన రక్తంతో, త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకునేందుకు, పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థను అంతం చేసి సమ సమాజాన్ని సాధించేందుకు మేడే సందర్భంగా శ్రమజీవులంతా ప్రతిన బూనాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 141వ మే డే సందర్భంగా వరంగల్ కొత్తవాడలో అరుణ పతాకాన్ని తాటిపాముల వెంకట్రాములు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను నేటి పాలకులు తుంగలోతొక్కి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నారన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు తీరని అన్యాయానికి గురిచేస్తున్నదన్నారు. స్వామినాథన్ కమిషన్, సిఫారసుల అమలు జరపకుండ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండ రైతుల ఉసురు తీస్తున్నదన్నారు. మహాత్మా గాంధీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి దాని స్థానంలో విబి జి రాంజీ చట్టాన్ని తెచ్చి కోట్లాదిమంది వ్యవసాయ కూలీల నోట్లో మట్టి కొడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో లింగబత్తిని శంకర్, సామల రవి, ఒల్లాల కిషోర్ ,మాదాటి కరుణాకర్, సుహేన్, సయ్యద్ హఫీజ్, రమాదేవి పుణ్యవతి రజిత స్వరూప సంధ్య అనూష రమ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని జ్వాలల మధ్య అచంచల పాదయాత్ర



ప్రజాపక్షం/నెక్కొండ:ఎండలు ఎగిసిపడుతున్నాయి..నేల నిప్పులా మండుతోంది. గాలే అగ్ని శ్వాసలా తాకుతోంది. అయినా భక్తి ముందు ప్రకృతి పరీక్షలు తలవంచాయి. అచంచల విశ్వాసంతో, హనుమాన్ నామస్మరణతో నిండిన హృదయాలతో నెక్కొండ మండలం పెద్దకోరుపోలు గ్రామానికి చెందిన హనుమాన్ భక్తులు కాలినడకన భద్రాద్రి చేరుకొని భక్తి మహిమను మరోసారి చాటి చెప్పారు. ఏప్రిల్ 25న సాయంత్రం 6.30 గంటలకు గ్రామం నుండి ప్రారంభమైన ఈ పవిత్ర పాదయాత్ర, గురుస్వాములు డాక్టర్ బక్కి శంకర్ స్వాముల ఆశీర్వాదాలతో మొదలైంది. జై శ్రీరామ్..జై హనుమాన్ నినాదాలతో మారుమోగిన మార్గం, భక్తి తపస్సుతో పులకరించింది. ప్రతి అడుగు ఒక జపంలా ప్రతి కష్టం ఒక యజ్ఞంలా మారింది. మైన్స్ ప్రాంతమైన కొత్తగూడెం వైపు సాగిన యాత్రలో తీవ్ర ఉష్ణోగ్రతలు భక్తులను పరీక్షించాయి. మండుతున్న రహదారులపై కాళ్లకు చెప్పులు లేకుండా నడవడం సాధారణ విషయం కాదు..కానీ శ్రీరాముడిపై ఉన్న అపార విశ్వాసం ముందు ఆ బాధలు అన్ని తెలికయ్యాయి. ఈ పాదయాత్రలో శోభన్, వేణు, ఫుల్ సింగ్, రఘు, చరణ్, రమేష్, శ్రీరామ్, నవీన్, భక్తులు పాల్గొన్నారు. అగ్నిజ్వాలల మధ్య నడిచిసా భక్తి మార్గం మాత్రం చల్లని నీడలా మారుతుందని ఈ పాదయాత్ర మరోసారి నిరూపించింది.

# రైతులకు ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి :రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడీఓసి ర్యాలయంలో మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, రవాణా, సహకార, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో మొక్కజొన్న కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో సుమారు 49175 హెక్టార్లలో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు.ఇప్పటివరకు 3274 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 65,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు.కొనుగోలు తక్కువగా ఉండటంపై కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాం, హమాలీలు, రవాణా సమస్యలు ఉన్నట్లు గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా, తదితర గోదాంల సామర్థ్యంపై పూర్తి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఈ సంవత్సరం మొక్కజొన్న ఉత్పత్తి అధికంగా వచ్చిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మార్క్ ఫెడ్ డిఎం శ్రీదేవి మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఆర్డీవో సందాని, సహకార అధికారి వాలియానాయక్, పౌర సరఫరాల డిఎం రాములు, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నృసింహస్వామి కళ్యాణం



ప్రజాపక్షం/మంగపేట :ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామం లో క్రీస్తు శకం ఆరవదశాబ్దంలో హేమచల కొండల్లో స్వయంభూగా వెలసిన శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన స్వామి వారి కళ్యాణంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థాన ఈవో వీరాస్వామి తో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు నృసింహ స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రంలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం వారి చరిత్ర ను విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ వివరించి శేష వస్త్రమును అందజేసిన అర్చక సిబ్బంది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ఐటీడీఏ పిఓ లెనిన్ వత్సల్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, ఎఎస్పి ఏటూరునాగారం మనన్ బట్ సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ తోట రవీందర్, మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం గారి సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు పరకాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

ప్రజాపక్షం / సంగెం :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం (మే 2న) ఉదయం 9.00 గంటలకు పరకాలలోని మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు సంగెం ఎంపీడీఓ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల శాసనసభ్యుల (ఎమ్మెల్యే) సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుందని ఆయన పేర్కొన్నారు.
పరకాల నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల గౌరవ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,జీపీఓలు, వీఓఏలు , సీసీలు మరియు మహిళా సంఘాల సభ్యులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.ముఖ్యంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ తమ పరిధిలోని ప్రగతి నివేదికలను విధిగా వెంట తీసుకువచ్చి అందజేయాలని ఎంపీడీఓ సూచించారు. ఈ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో స్పందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో బాల భరోసా కార్యక్రమం



ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్టు సిడిపిఒ మధురిమ ఆధ్వర్యంలో నర్సంపేట సివిల్ హాస్పిటల్ లో బాల భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడియాట్రిక్ హెచ్ఒడి ప్రతాప్ హాజరై ప్రసంగిస్తూ లోపపోషణ, వివిధ రకాల ఆరోగ్య సమస్యలు ఉన్న 25 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. తల్లులకు సూచనతోపాటు మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా సిడిపిఒ మాట్లాడుతూ ఆర్బిఎస్‌కే వారు పిల్లలకు హెల్త్ చెకప్ చేసి ఎంజిఎంకు రెఫర్ చేస్తున్నారని, అయినా తల్లిదండ్రులు అక్కడికి పిల్లలను తీసుకువెళ్లడం లేదని, నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి పిల్లలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మధురిమ,ఆర్ఎంఒ డాక్టర్ కళ్యాణి, పిపి యూనిట్ నర్సింగ్ ఆఫీసర్ శోభారాణి, శోభ, ఐసిడిఎ స్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## షీటీం సేవలను వినియోగించుకోవాలి

ఎస్సై మహ్మద్ ఫజల్ ఖాన్

ప్రజాపక్షం/మహాదేవపూర్: షీటీం సేవలను ప్రజలు వినియోగించుకోవాలని షీ టీం ఎస్సై మహ్మద్ ఫజల్ ఖాన్ అన్నారు.శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో భూపాలపల్లి జిల్లా షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల భద్రత,లింగ సమానత్వం,బాలల రక్షణ,పితృస్వామ్యం,మహిళలపై వివక్ష,లింగ వివక్ష,హింసాత్మక చర్యలు,సైబర్‌నేరాలు,సైబర్ బుల్లియింగ్ పై అవగాహన కల్పించారు.అనంతరం ఎస్సై మహ్మద్ ఫజల్ ఖాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 100,112,1930,1098 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు.సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా షీ టీం 7812658162 నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.ప్రజల భద్రతే ధ్యేయంగా షీ టీం పనిచేస్తుందని అత్యవసర పరిస్థితుల్లో షీ టీం ను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో అక్బర్‌ఖాన్,వార్డు సభ్యులు చీర్లవంచ చంద్రశేఖర్,గడ్డం స్వామి,కార్యదర్శి కల్పన,పోలీసు సిబ్బంది,లింగాల రామయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ‘మే’ డే వేడుకలు



**ప్రజాపక్షం/తాడ్వాయిః** ఏఐటియూసి ఆధ్వర్యంలో తాడ్వాయి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద మేడే జెండాను హమాలీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు మాట్లాడుతూ కుదించిన కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, హామాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్, కాక దయాకర్, వీసం నాగేశ్వర్‌రావు, అశోక్, అఖిల్, నర్సింగరావు, ప్రణయ్, దయాకర్, పవన్ కళ్యాణ్, సుధాకర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదం



**ప్రజాపక్షం/రాయపర్తిః** మండలంలోని కొలను పల్లి గ్రామానికి చెందిన సాయి మేఘన రాజశేఖర్‌ల వివాహా వేడుకలలో శుక్రవారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టి కృష్ణమాచార్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, చిర్ర మల్లయ్య, ఎండి నయిమ్, ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎండి రామా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బలపాలలో ‘మే’ డే



**ప్రజాపక్షం/కురవి :** కురవి మండలం బలపాల సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. సిపిఐ గ్రామ కార్యదర్శి రామ గాని రవి అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల హక్కులకై సమరశీల పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాడిందని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి వాళ్ళ హక్కులను సాధించుకోవడానికి మరిన్ని పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కన్నోజ్ వెంకటనారాయణ, రేపాకుల పాపయ్య , రొయ్యల సూరి, రన్వాల్, రమేష్, కన్నూజ్ అశోక్, బత్తుల వెంకటేశ్వర్లు, మేడ పైన దర్గయ్య, మేళ్లచెరువు దేవయ్య, బొడ్డు వెంకన్న, మేళ్ల చెరువు ఉపేందర్, కార్మికులు గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి



**ప్రజాపక్షం/నెక్కొండః** ఆర్థికంగా బలహీన వర్గాల యు వతుల వివాహాలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ అని ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మరెన్నో కుటుంబా ల్లో ఆనంద కాంతులు విరజిమ్ముతూ ఉన్నాయని, ఈ పథకాల అమలు గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు నిజమైన భరోసాగా మారిందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో నర్సంపేటలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నెక్కొండ మండలానికి చెందిన పలువురు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హాజరైన నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పం చ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నెక్కొండ గ్రామానికి చెందిన బొజ్జ ఉమ, దర్శనపు లక్ష్మి , మోడెం సరళలకు కళ్యాణలక్ష్మి చెక్కు లు అందజేశారు. ఎంఎల్‌ఏ మాట్లాడతూ పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు సమాజంలో సమానత్వాన్ని పెం పొందిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ పేదల జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఈ పథకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి సాయికృ ష్ణ, దర్శనపు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సౌరశక్తి వైపు గ్రామాల అడుగులు




**ప్రజాపక్షం/నెక్కొండః** పిఎం సూర్యగర్ యోజనపై నెక్కొండలో చైతన్య యాత్ర వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పిఎం సూర్యగర్ యోజన ప్రచారం ఊపందుకుంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఈ పథకం ప్రయోజనాలను చేరవేయాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రచార రథం పల్లెల్లో సందడి చేస్తూ అవగాహన కల్పిస్తోంది. ఇంటి పైకప్పులే ఇప్పుడు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మారే దిశగా ఈ యోజన మార్గం చూపుతోందని వరంగల్, ములుగు, మానుకోట, జిల్లాల ప్రత్యేక అధికారి గంధం రాజేందర్ చెబుతున్నారు. ఈ సందర్భంగా రెడ్‌కో జిల్లా మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ సూర్యరశ్మిని వినియోగించుకొని స్వ యంగా విద్యుత్ తయారు చేసుకునే అవకాశం ప్రతి కుటుంబానికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలతో ఈ సాంకేతికతను సులభంగా అందిపుచ్చుకోవచ్చని వివరించారు. సబ్సిడీ పథకం కింద ఒక్క కిలో బాట్‌కు రూ.30వేల వరకు, రెండు కిలోవాట్లకు రూ.60వేల వరకు, మూడు కిలోవాట్ల స్థాయిలో రూ.78వేల వరకు ఆర్థిక మద్దతు లభిస్తుందని తెలిపారు. దీని వలన విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రజలు కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ఇంకా ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ప్రభుత్వ గ్రిడ్‌కు అందించి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ఒకసారి ఏర్పాటు చేసిన సోలార్ వ్యవస్థ దాదాపు పావు శతాబ్దం పాటు ఉపయోగపడుతూ కుటుంబాలకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రోత్సహిస్తున్న ఈ యోజన గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సౌరశక్తి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, సోలార్ సిబ్బంది నవీన్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్మాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఆర్డీఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండ సిపిఐ ఎర్రజెండా, కేసముద్రంలో ఘనంగా ‘మే’డే వేడుకలు

**కేసముద్రం/ప్రజాపక్షం:** కార్మికుల హక్కుల సాధనకు సిపిఐ ఎర్రజెండా అండగా ఉంటుందని సిపిఐ మండల కార్యదర్శి మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, ఎఐటియుసి మండల కన్వీనర్ మంద భాస్కర్‌లు అన్నారు. శుక్రవారం 140వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మార్కెట్ రెండవ గేటు వద్ద ఏర్పాటు చేసిన సిపిఐ అనుబంధ ఎఐటియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ నుండి అంబేద్కర్ కూడలి వైపు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎందరో అమరవీరుల బలిదానంతో ఏర్పడిన ఎర్రజెండా అండతో కార్మికులందరూ ఐక్యతగా ఉండి, కార్మికులకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెంకటాపురం మండలంలోని ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో పార్టీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించిన సందర్భంగా సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొని వారికి ఇవ్వాల్సిన రీతిలో జీతాలు ఇవ్వకపోగా తక్కువ జీతాలతో దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. కార్మికులు గాని, శ్రామికులు, మెకానిక్ వర్కర్స్, స్కీ్మ వర్కర్లైన మిడ్ డే మీల్స్ వర్కర్స్, సెకండ్ ఏఎన్ఎంస్, పంచాయతీ కార్మికులు, వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, తదితర సంఘాల్లో పనిచేసే వారికి నష్టపరిచే విధంగా చట్టాలు చేయుచున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో కార్మికులకు పని దొరికే పరిస్థితి ఉండదని, ఇది యదార్ధం కార్మికులు చేసే పనులు యంత్రాలతో చేయించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందుకోసం కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఐక్యమత్యంలో ముందకు సాగాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వేడుకలలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కట్ల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు బొల్ల నరసింహారావు, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుడుముల సమ్మక్క, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి మీనా కుమారి, డిహెచ్‌పిఎస్ నాయకులు సంక ఆదినారాయణ, సిహెచ్ లక్ష్మీ నారాయణ, పోరండ్ల రామరాజు, సివిల్ సప్లయి కార్మికులు రమేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు పల్లె సునీల్, సర్వేశ్వరరావు, భవన కార్మికుల సంఘం నుండి పోలం కొండయ్య, ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నా రు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను గద్దె దించుతాం

ఎంసిపిఐ(యు) కార్యదర్శి

గుగులోత్ అరుణ్ నాయక్

**ప్రజాపక్షం/రాయపర్తిః** కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను గద్దె దించుతామని ఎంసిపిఐ(యూ) మండల కార్యదర్శి గుగులోత్ అరుణ్ నాయక్ అన్నారు. 141వ మేడే దినోత్సవ వేడుకలను మండలంలోని సన్నూరు, జయరామ్ తండా(ఎస్) గ్రామాలలో ఎంసిపిఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల, కర్షకుల త్యాగాలను, పోరాటాలను, చికాగో నగరంలో 1886లో జరిగిన ఉద్యమాలను వివరిస్తూ కార్మికవర్గం ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న ఈ దేశంలో వేలాది పరిశ్రమలను మూసివేస్తున్న మోడీ ప్రియమిత్రులైన అదాని, అంబానికి అప్పగిస్తూ ప్రయివేట్ పరం చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసమే పని చేస్తూ నిరుద్యోగ సమస్యను దిన దినం పెంచుతున్న, ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని అన్నారు. కష్టజీవుల రాజ్యం కోసం కడవరకు పోరాడాలని, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) పార్టీ నాయకులు కాగిత వెంకన్న, యాకయ్య, గుగులోత్ కోటి నాయక్, గుగులోతూ సుధాకర్, వాసు, ప్రవీణ్, భూక్య, బాలరాజ్, మల్లేష్, లక్పతి, సింగయ్య, బానోతు బుజ్జి, లచ్చు, తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాడ వాడలా ఘనంగా మేడే వేడుకలు




**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని తొర్రూరు పట్టణ కేంద్రంతో పాటు గ్రామాల్లోని వాడ వాడలా పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. 140వ మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఏఐటీయూసీ జెండాను తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ ఎగురవేశారు. విశ్రాంతి భవనం పక్కన సిపిఐ పార్టీ జెండాను ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి ఎగరవేశారు. సివిల్ సప్లయి గోడౌన్ వద్ద ఏఐటీయూసీ జెండాను సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు ఎగురవేశారు. బండ కార్మికుల జెండాను తొర్రూరు పార్టీ మాజీ కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ ఎగరవేశారు. అమ్మాపురం గ్రామంలో శ్రీరామ గ్రానైట్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను సంఘం అధ్యక్షులు బొల్లం రామచంద్రు ఆవిష్కరించారు. అమ్మాపురం రోడ్డులోని బండ కార్మికుల గద్దె వద్ద తొర్రూరు పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో వివిధ రంగాల్లో అందిస్తున్న కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. కార్మికుల సంక్షేమానికి తాను అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముద్దసాని సురేశ్, పేర్ల జంపన్న, తొర్రూరు మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, తొర్రూరు మండల రైతు సంఘం నాయకులు కోటగిరి యాకాంతం, తొర్రూరు మండల సహాయ కార్యదర్శి వీరబోయిన కిరణ్, ఏఐటీయూసీ నాయకులు, సివిల్ సప్లయి నాయకులు మంగళపల్లి మల్లయ్య, సైదులు, వీరన్న, ప్రభాకర్, అమ్మాపురం గ్రామంలో పనికర ఉప్పలయ్య, సభ్యులు దొనక యాకయ్య, దూలం రామచంద్రు, గూడెల్లి దుర్గయ్య, సైదులు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో...

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేడే వేడుకలను పలు అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాట్లాడుతూ 140వ మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, టీయూసీఐ జిల్లా కోశాధికారి కె.సంపత్, ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.షరీఫ్, శ్రీరాం పుల్లయ్య, వెంకన్న, మహేందర్, శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మయ్య, యాకయ్య, నరేశ్, దేవేందర్, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో...**

మేడే ఉత్సవాల సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ యూనియన్ నాయకులు వెంకట్రాంనర్సయ్య మున్సిపాలిటీ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి యాకూబ్, సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కులం, మతం, ప్రాంతం, భాషల పేర్లతో దేశ ప్రజలను రెచ్చగొడుతుందని అన్నారు. తక్షణమే కార్మికులు, రైతులు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో యాకయ్య, సోమిరెడ్డి, సాంబయ్య, బోరస్వామి, దొనక దర్గయ్య, ధరావత్ యాకన్న, క్రాంతికుమార్, సారయ్య, జితేందర్‌రెడ్డి, రాము, బొల్లం మమత, షమీనా, భాగ్య, మంజుల, రామకృష్ణ, రాధా, శోభ, సౌజన్య, వరలక్ష్మి, రవి, వెంకటేశ్వర్లు, పండిత్ శర్మ, నాగరాజు, మధు, గుర్తూరు గ్రామ సర్పంచ్ కవిత బాలకృష్ణ, అమ్మాపురం సర్పంచ్ సునీతా వీరారెడ్డి, ఖానాపురం సర్పంచ్ ఎండి.మహిపాషా, మాజీ ఎంపీటీ ముద్దం విక్రంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీశ్, యూనియన్ అధ్యక్షులు మైపాషా, యాకూబ్‌పాషా, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**ప్రజాపక్షం/ కొల్చారం :** కార్మిక హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలిచే మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొల్చారంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ఉదయం జెండా ఆవిష్కరణ కార్యక్రమాంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో వివాధ రంగాలకు చెందిన కార్మికులు, నాయకులు పాల్గొని మే డే ప్రాముఖ్యతను వివరించారు. కార్మికుల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. చివరగా కార్మికుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## కార్మికులు ఐక్యంగా ఉండాలి సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సర్దార్

**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద కార్మికులు ఐక్యంగా ఉండి హక్యులను సాధించుకోవాలని సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సర్దార్ అన్నారు శుక్ర వా రం మేడే సందర్భంగా సిఐటి జెండా ఆవిష్కరణ చేశారు అంగన్వాడి ఆశ వర్కర్లు కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రేగోడ్ పి ఎ స్ సి ఎస్ కార్యదర్శి ఆఫీజ్ హనుమంతు అంగన్వాడి కార్యకర్తలు భూమమ్మ త ఉన్నారు

## ఘనంగా మల్లికార్జున స్వామికి బోనాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం మల్లికార్జున స్వామి కి బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను తిలకించడానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ హాస్పటల్ వద్ద మేడే ఘనంగా వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ :**జనగామ జిల్లా కేంద్రం చంపక్ హిల్స్‌లోని ఎంసిహెచ్ వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఒడ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష ఖన్నా జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవర్గం పోరాటం వలనే 8 గంటల పని దినాలు అమల్లోకి వచ్చాయన్నారు. నేడు అధికారంలోకి ఉన్న బిజెపి గత 11 ఏళ్లుగా కార్మికుల హక్కలను కాలరాస్తూ వ్యతిరేక చట్టాలు తీసుకొస్తుందన్నారు. కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని, యాజమాన్యం చేతుల్లో బందీగా ఉండాలని చూస్తుందన్నారు. ఉద్యోగుల కనీస వేతనాలు సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఎం మహిళ ఉద్యోగులకు 180 రోజులతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జనగామ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్ రాజారెడ్డి, కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ గణేష్, ఎంసిహెచ్ సఫోర్టు ఉద్యోగులు భవాని, సరిత, సునిత, వాని, రవి, రవి, పాకల మల్లేశం, సిద్దులు, రాజు, సంపత్, అంజి, ఆగయ్య పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో**

సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పలు చోట్ల జెండావిష్కరణ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, ప్రకాష్, బూడిద గోపితో పాటు పలువురు పలు చోట్ల జెండావిష్కరణలు చేశారు. అనంతరం సిపిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోకు కనకారెడ్డి మాట్లాడారు. మార్కెట్, లేబర్ అడ్డా, రైల్వే స్టేషన్, గుండ్లగడ్డ, దర్మకంచె, మున్సిపల్, హాస్పటల్, బస్టాండ్ సమీపంలో జెండావిష్కరణలు చేశారు.

**కలెక్టరేట్‌లో**

కలెక్టరేట్‌లోనూ అధికారికంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వయించారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వయించాలన్నారు. కార్మకులకు సరైన సబ్సిడీలు, భీమా సదుపాయాలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహరావు, ఏబిసిడిఓ రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, వివిధ కార్మిక సంఘాల నాయకుల పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు జాజితాండాలో అవగాహన కార్యక్రమం ఘనంగా

**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండలం జాజితాండా గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన డా॥ ఎస్.జి.మహదేవప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి స్వప్న పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటల సమస్యలను శాస్త్రవేత్తలకు వివరించగా, వారు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. డా॥ ఎస్.జి.మహదేవప్ప మాట్లాడుతూ, పంటలలో సమతుల్య ఎరువుల వినియోగం అత్యంత ముఖ్యమని, విశ్వవిద్యాలయం సూచించిన విత్తన రకాలనే వినియోగించాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తూ, సమతుల్య పోషకాలు అందించే విధానాలను అనుసరించాలని రైతులకు తెలియజేశారు. అదే విధంగా పంటల వ్యవిధీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ఒక్క పంటపై ఆధారపడకుండా విభిన్న పంటలను సాగు చేయాలని సూచించారు. సుస్థిర వ్యవసాయం కోసం భవిష్యత్తులో సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత హరిలాల్, వ్యవసాయ వి స్తరణ అధికారి నరేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు హరిలాల్, రైతులు అంబుర్య, దశరథ్ పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనానిక ఉద్యమిద్దాం

సిఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** సమాన పనికి సమాన వేతనం కోసమై ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మేడే సందర్భంగా మండల కేంద్రమైన శివ్వంపేటతో పాటు అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని మండిపడ్డారు. నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం జరుగుతుందని, లేబర్‌కోడ్స్ రద్దుకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సువర్ణ, హమాలి నాయకులు, ఆశారంగం , విద్యుత్‌రంగం, మిషన్ భగీరథ రంగం, గ్రామపంచాయతీరంగం, ఆటో యూనియన్ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి- సర్పంచ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలతో పాటు దాతలు కూడా తోడ్పాటు అందించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు అన్నారు. బచ్చన్నపేట గ్రామ పంచాయితీకి 15 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను గ్రామానికి చెందిన శేషత్వం అనసూయ జ్ఞాపకార్థం దాత విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, గ్రామ పంచాయితి ఉద్యోగులు, పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ ఫూల్ ప్రారంభం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో శుక్రవారం మాజీఎంపిటిసి జల్తారి సంపత్ కు సంబంధించిన స్విమ్మింగ్ ఫూల్‌ను గ్రామసర్పంచ్ మరిజె అనిత నర్సాంగారావు ప్రారంబించారు..ఈత నేర్చుకోవాలనే ఉద్దేశం కలిగిన వారు ఈక్రింది నెంబరును 9398412626 సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మరిజె అనితనర్సింగారావు,ఉపసర్పంచ్ గుడికందుల శ్రీకాంత్,మారబోయిన రాజు,ఆరీఫ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు మొక్కులు సమర్పణ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లా ప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మురావత్ దివ్య,పిఎంశ్రీ గురుకుల పాఠశాలలో దేవ్‌సింగ్ పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడంతో శుక్రవారం గ్రామంలోని దుర్గామాత ఆలయంలో తల్లిదండ్రులతో మొక్కులు చెల్లించుకొని 108 కొబ్బరి కాయలు సమర్పించడం జరిగింది కార్యక్రమంలో మాజీసర్పంచ్ మురవాత్ అనురాధ లింగం,ఆజ్మీరా సురేష్,సాంబయ్య,మమత,గురుస్వామి సుంకరి పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గడ్డివాము దగ్ధం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని చింతలతండ గ్రామ శివారులో మాలోతు జైపాల్ వ్యవసాయ పొలం నుండి శుక్రవారం పశువులకు మేతకోసం గడ్డిని ట్రాక్టర్‌లో తీసుకొని వచ్చే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయింది గ్రామస్తులు,గ్రామసర్పంచ్ రాజు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలోతు జైపాల్ తన పశువులకు మేతను ట్రాక్టర్‌లో గడ్డిని తీసుకు వచ్చే క్రమంలో అయ్యిందని తెలిపారు ఈప్రాంతంలో గతంలో కూడా ఒక ట్రాక్టర్ కాలి బూడిద అయ్యింది ఈసంఘటన గూర్చి పలు మార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకున్నా నాథుడే లేడని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి బాదితునికి తగు న్యాయం చేయాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు,ఉపసర్పంచ్ భాస్కర్ గ్రామమాజీ ఎంపిటిసి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.